క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

డిండి : వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.మైనొద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా . కొనుగోలు సెంటర్లలో వరిధాన్యం లారీలకు ఎత్తిన తర్వాత మిల్లర్లు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, ఈ విషయంపై సంబంధితాధికారులు వెంటనే స్పదించాలన్నారు. రైతు తన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే కొనుగోలు సెంటర్లలో దాదాపు నెల రోజులు పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నేత్రాల సేకరణ

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన మారం శాంతమ్మ మృతిచెందగా మంగళవారం శాంతమ్మ నేత్రాలను డైమాండ్ నేత్రనిధికి దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్‌లోని అగర్వాల్ ఐ ఆస్పత్రికి అందించినట్లు డైమాండ్ నేత్రనిధి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సభ్యులు రాచకొండ విజయలక్ష్మి, మిట్టపల్లి విజయబాస్కర్‌రావు, సామా శ్రీనివాస్, గుమ్మడవెల్లి ప్రభాకర్, చిన్న శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాస్, చీదళ్ల హరిప్రసాద్, నేత్రనిధ/ టెక్నీషియన్ బచ్చలకూరి రమేష్ తదితరులున్నారు.

9న సీపీఐ మండల మహాసభ

చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) మండల మహాసభ విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామశాఖ సమావేశం మారయ్య అధ్యక్షత నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...జూన్ 9న మండల పరిధిలో ని మాల్ వెంకటేశ్వరనగర్‌లో మండల మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండల మహా సభకు ఎమ్మెల్సీ సత్యం, మాజీ ఎమ్మెల్యే వుజ్జిని యాదగిరిరావు హాజరువుతున్నట్టు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో నర్సింహా, వెంకటయ్య, ఎల్లయ్య, రాములు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో ఈనెల 21వ తేదీ నుంచి 23వ తేది వరకు రుక్మిణి సత్యభామ సమేతా వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సావాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తాళ్ల రామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ అనుముల సైదులు తెలిపారు. 22న ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే శ్రీ ఉమామహేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సాలు, అలాగే పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు శాంతినగర్ శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 22న హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు మంగళవారం విలేకరులకు తెలిపారు. సాయంత్రం శోభయాత్ర భారీగా సాగుతుందన్నారు. హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయంతిని విజయవంతం చేయాలని కోరారు.

చెరువు నీటిని వృథా చేస్తే చర్యలు తప్పవు



చెరువు తూము మూసివేస్తున్న గ్రామస్తులు, అధికారులు

చింతపల్లి : మండల కేంద్రంలోని చిన్న చెరువు తూము గేట్లు లేపి కొందరు నీటిని కిందకు వదిలేస్తున్నారని, అలాంటి చర్యలకు ప్పాల్పడితే కేసుము నమోదు చేస్తామని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. మంగళవారం ఆ గ్రామ రైతుల ఫిర్యాదు మేరకు అధికారులు చెరువు వద్దకు వెళ్లి తూము గేట్లను మూసివేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువు కింద ఆయకట్టు ఉండటంతో వానాకాలం యాసంగి పంటలు పండిస్తున్నారని, దీంతోపాటు బావులు, బోర్లలో భూగర్భజలాలు పెరగడానికి చెరువు నీరు దోహదపడుతుందని, సకాలంలో వర్షాలు రాకపోతే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. నీటిని వృథాగా వదిలేసినవారు, వారికి సహకరించిన మరికొందరిపై చర్యలు తీసుకోవానలి గ్రామస్తులు కోరుతున్నారు.

చెత్త సేకరణ వాహనాలు కొనుగోలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 12 ఆటోలు, ఆరు ట్రాక్టర్లను అధికారులు కొనుగోలు చేశారు. రూ.90 లక్షలతో 12 కొత్త ఆటోలు, రూ.60 లక్షలతో ఆరు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. మొత్తం రూ. కోటీ 50లక్షలతో కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కొత్త ట్రాక్టర్లను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

శిథిలావస్థలో ఏఎమ్మార్పీ కార్యాలయం

- విరిగిన కిటికీలు, తలుపులు
- ఊడిపడేలా ఉన్న సీలింగ్
- మరుగుదొడ్లు లేక ఉద్యోగులకు అవస్థలు

గుర్రంపోడు : మండలకేంద్రంలోని ఏఎమ్మార్పీ కాలనీలోని డివిజన్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. 1984లో రేకులతో నిర్మించిన ఈ కార్యాలయంలో డివిజన్ 5 కార్యాలయంగా ఈఈతో పాటు 30మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తారు. పది మంది మహిళా ఉద్యోగులు ఉన్నా మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పట్లో నిర్మించిన మరుగుదొడ్లు శిథిలమయ్యాయి. గుర్రంపోడు, కనగల్, నల్లగొండ మండల్లాలోని లక్ష ఎకరాల ఆయకట్టు ఈ డివిజన్ కార్యాలయ పర్యవేక్షణలో ఉంటుంది. 18ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపు కాలనీలో ఈ శాఖ నుంచి ఇచ్చిన స్థలంలో ఎంపీడీఓ, తహసీల్దార్, రైతు వేదిక పోలీస్ స్టేషన్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించారు. కానీ డివిజన్ కార్యాలయం మాత్రం పాత భవనంలోనే కొనసాగుతుంది. కార్యాలయ నిర్వహణ నిధులు లేక ఎలాంటి మరమ్మత్తులు చేపట్టడం లేదు.

భయం,భయంగా ఉద్యోగుల విధులు

కార్యాలయం చుట్టూ శిథిలమైన క్వార్టర్లు, కంప చెట్లు ఉండటంతో విరిగిన కిటికీల గుండా పాములు చేరుతుండటంతో ఉద్యోగులు ఫైళ్లను తీయడానికి



ఏఎమ్మార్పీ డివిజన్ కార్యాలయంలో విరిగిన కిటికీలు

బయపడుతున్నారు. ఎక్కడ పాములు, తేళ్లు ఉన్నాయోనని చూసుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. క్యాంపు కాలనీ అంతటా రోడ్లు కంకర తేలి ఉండటంతో ఇదే క్యాంపు కాలనీలోని సబ్ డివిజన్, ఇతర కార్యాలయాలకు వెళ్లడానికి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు మరుగుదొడ్లకుగాను కార్యాలయ ఉద్యోగులు తమ సొంత నిధులు సమకూర్చుకుని ప్రస్తుతానికి ఒక మరుగుదొడ్డి మరమ్మత్తు చేశారు.

అధ్వానంగా కాలనీ రోడ్లు

కాలనీ రోడ్లు కంకర తేలి పూర్తిగా పాదచారులు కూడ నడవలేనంతగా అధ్వాన స్థితికి చేరాయి. కాలనీలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కస్తూరిబా విద్యాలయం, మండల విద్యావనరుల కేంద్రం, రైతు వేదికలు ఉన్నాయి. ఈ కార్యాలయ ఉద్యోగులు నిత్యం ఈ రోడ్లపై ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కలెక్టర్ కాలనీలోని భవిత విద్యాకేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా అధ్వానంగా ఉన్న కాలనీ రోడ్లను, శిథిలమైన కాలనీ క్వార్టర్లను గమనించి ఆ క్వార్టర్లను తొలగించాలని, కాలనీని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖలో నిధుల కొరత ఉన్నందున ఉపాధి హామీ పథకంలో రోడ్లు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం



డివిజన్ కార్యాలయ మరమ్మత్తులకు ఇటీవల రూ.14లక్షలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. కిటికీలు, తలుపులు కొత్తవి బిగించాల్సి ఉంది. శిథిలమైన రేకుల కప్పును అక్కడక్కడ మరమ్మతు చేయాల్సి ఉంది. టాయ్‌లెట్ల నిర్మాణం అత్యవసరంగా చేపట్టాల్సి ఉంది. రూ.3కోట్లతో నూతన కార్యాలయ భవనానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.

– నెహ్రూనాయక్, ఈఈ ఏఎమ్మార్పీ

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

చింతపల్లి : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓ బాల్దూరి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. పంచాయతీ నిర్వహణ వివరాలు, పారిశుద్ధ్య వివరాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనులపై పలు సూచనలు చేశారు. మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సీఈఓ ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ సుజాత, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓ

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాడుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నమనేనిపల్లి సీపీఐ గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలే ఎజెండాగా నిత్యం ప్రజల తరఫున సీపీఐ నిలబడి పోరాడుతుందన్నారు. నిత్యావసర ధరలను అదుపు చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మి కొండ వెంకటేశ్వర్‌రెడ్డి, శేఖరాచారి, పి.శ్రీనివాస్, కల్లు చరణ్‌రెడ్డి, కత్తుల భిక్షమయ్య, మల్లయ్య, దుర్గయ్య, కె.సైదయ్య, చిన ఇద్దయ్య, మంగమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పునరుద్ధరణకు కృషి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నిడమనూరు : అగ్ని ప్రమాదానికి గురైన నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) పునరుద్ధరణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పీహెచ్‌సీని పరిశీలిం చారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించి కాంట్రాక్టర్‌కు ఫోన్ చేశారు. భవన నిర్మాణ పనులు రెండు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తిస్థాయిలో సేవలందించేలా సామగ్రి, ల్యాబ్, ఫర్నిచర్, ఇతర పరికరాలు అందించే ఏర్పాట్లు చేస్తానని వెల్ల డించారు. రెండు వారాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు. తాత్కలికంగా ఆస్పత్రి ఎదురుగా ఉన్న బాలికల హాస్టల్‌లో వైద్య సేవలందించాడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాద వివరాలను వైద్యధికారులు అరవింద్ ఎమ్మెల్యేకు వివరించారు. స్టోర్ రూంలో ప్రమాదం జరిగిందని, ప్రమాదంలో మందులు, కొంత ఫర్నీచర్ దగ్ధమైనట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వసతులు, ల్యాబ్, ఓపీ గదులను ఎమ్మెల్యే పరిశీలించారు.



నిడమనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

ఆస్పత్రి కావాల్సిన సౌకర్యాలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫోన్ చేసి వివరించారు. అలాగే మండలంలోని మార్లగడ్డ తండా రామాలయం ప్రతిష్ఠాపన పూజల్లో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాజన్నగూడెం గ్రామానికి చెందిన ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఝెదుళ్ల సత్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి వల్ల భారెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, చర్క శ్రీను, ఉదయ్ రాజు, విద్యుత్ లైన్‌మన్ భిక్షం, రహీమ్, డాక్టర్ రఫీ, హెల్త్ అసిస్టెంట్ సోమయ్య వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అందగత్తెల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రపంచ అంతగత్తెల పోటీ నిర్వహణపై ఉన్న శ్రద్ధ అన్నం పెట్టే రైతులపై లేకపోవడం చాలా బాధాకరమని సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఏంటంటే అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూముల అమ్మకం, మూసీ నది సుందరీకరణ పేరుతో నిధులు కాజేయడం, ఆక్రమణల సాగుతో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చడమే ప్రభుత్వం సాధించిన ప్రగతి అని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రాష్ట్రం దివాలా తీసిందని మాట్లాడడం సరికాదన్నారు. సాగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు ఆంధ్ర రాష్ట్రం నుంచి సన్నధాన్యం తీసుకువచ్చి ఇక్కడ ఐకేపీ కేంద్రాలో విక్రయించి ప్రభుత్వ బోనస్ కాజేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రా నుంచి ధాన్యం కొనుగోలు అక్రమాల విషయంలో ఎమ్మెల్యే తన వెంట ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌ను అమెరికా పంపి కింది వారిని మాత్రం జైలుకు పంపాడన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాగయ్య, పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ జానయ్య, నాయకులు రామలింగయ్య, రాములు, శంకర్, సందీప్ ఉన్నారు.

మైసమ్మతల్లి జాతర ఆదాయం రూ.7.06లక్షలు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కొలువైన శ్రీబంగారు మైసమ్మతల్లి జాతరను ఈనెల 17 నుంచి 19 వరకు ఘనంగా నిర్వహించారు. మూడురోజులపాటు జరిగిన జాతర సందర్భంగా రూ.7,06,392 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ ధీరావత్ దస్రునాయక్‌లు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ డివిజన్ పరిశీలకులు పి.ఏడుకొండలు పర్యవేక్షణలో ఆలయ హుండీలను లెక్కించగా రూ.5,41,646, మూడు రోజుల టికెట్ల ద్వారా రూ.1,64,746, మొత్తంగా 7,06,392 ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్‌నాయక్, మాజీ చైర్మన్ పాచ్చునాయక్, మాజీ చైర్మన్ బాషానాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూనాయక్, కల్లేపల్లి పంచాయతీ సెక్రటరీ పి.విజయ్, ఆలయ పూజారులు ధీరావత్ వెంకటేశ్వర్లునాయక్, రామ్మోహన్‌నాయక్, లింగానాయక్, మహంకాళి రాజేష్, సురేష్, ఆలయ సిబ్బంది నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి చెరువు సర్వే



చెరువులో సర్వే చేస్తున్న అధికారులు

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లి పెద్ద చెరువు(శనిగకుంట) ఆక్రమణలపై కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, సర్వేయర్ విజయ్, ఐబీ ఏఈ ప్రవీణ్ రాజ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఎర్రబెల్లి గ్రామంలోని ఎర్రబెల్లి పెద్ద చెరువు సర్వే నంబరు 155లో 57 ఎకరాల8 గుంటలు రికార్డుల్లో ఉండగా, చెరువు పరిధి విస్తీర్ణాన్ని అధికారులు సర్వే చేశారు. పెద్ద చెరువు సమీపంలో నుంచి ఏఎమ్మార్పీ లో లెవిల్ కెనాల్ ప్రవహిస్తుండటంతో కాల్వ నీటి ఎత్తిపోతల పథకం ద్వారా చెరువును నీటితో నింపి సాగునీరు, భూగర్భజలాలు పెంపొందించేదుకు కలెక్టర్‌కు, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి విన్నవించడంతో ఇటీవల కలెక్టర్ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి చెరువును, కాల్వ ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో నిడమనూరు తహసీల్దారు రెవెన్యూ అధికారుల సర్వే చేసి, చెరువు రహదారిని, అలుగును అక్రమించి సాగు చేసుకుంటున్నట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి రైతులు గత నెలలో కలెక్టరుకు ఫిర్యాదు చేయడంతో సర్వేకు ఆదేశించారు. సర్వే లో ఐబీ ఏఈ ప్రవీణ్ కుమార్, సర్వేయర్ పోకల విజయ్, ఆర్ఐ సందీప్, అధికారులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో 12, 13, 14వ వార్డుల్లో రూ.2కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు గాను ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ, రహత్‌అలీ, కమిషనర్ సుదర్శన్, ఏఈ రాజు, సిరాజ్‌ఖాన్, సైదులు, జయప్రకాష్, గౌరీశంకర్, జయప్రకాష్,గాజుల మురళి,యూనూస్,శ్రీను,నాయకులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్ల పంపిణీ

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే బాలునాయక్ కార్యాలయం వద్ద మంగళవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే బాలునాయక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు,నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్,ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, ఏవీ రెడ్డి, గోవిందు యాదవ్, గీత కార్మికులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకులపై ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవార ం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ఖాలీద్ అహ్మద్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని, పార్టీని విమర్శించే వారి విమర్శలను తిప్పికొట్టాలని ఆయన సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుండే సమాయత్తం కావాలన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ దేవరకొండ యూత్ కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే బాలునాయక్ లాంటి బలమైన నాయకుడు దొరకడం అదృష్టమన్నారు. ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు వివరించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందు దేవరకొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్, జర్పుల లక్ష్మి, నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్, మారుపాకల సురేష్‌గౌడ్, ఆలంపల్లి నర్సింహ, ముక్కమళ్ల వెంకటయ్య, గోవిందుయాదవ్, బిక్కునాయక్, వడ్త్య దేవేందర్, ఎండీ యూనూస్, బద్యానాయక్, వెంకటేశ్వరరావు, లోకసాని కృష్ణయ్య, నాగభూషణం, మేకల శ్రీనివాస్‌యాదవ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



దేవరరకొండ : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

గ్రామ దేవతల అనుగ్రహం పొందాలి

కొండమల్లేపల్లి : గ్రామ దేవతల అనుగ్రహం పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



మిర్యాలగూడ : దామరచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు నల్లబ్యాడ్జీలతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేష్ మాట్లాడారు. సమావేశంలో పాపానాయక్, వినోద్‌నాయక్, జహీర్, శాంతమ్మ, ఉదయ్‌కుమార్, కోటయ్య, మహేశ్వరి, చెన్నకేశవులు, పాల్గొన్నారు.

దేవరకొండ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయ ంలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటేశ్వర్లు, ఎండీ.మైనొద్దీన్, మల్లయ్య, మల్లేష్, రాజమల్లయ్య, వీరయ్య, దేవరాజ్, వెంకటమ్మ పాల్గొన్నారు.

హాలియా : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న 44కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించేదాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు డిమాండ్‌చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం హాలియా పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూ నాయకులు ఎస్‌కె సైయ్యద్‌హుస్సేన్, వెంకటేశ్వర్లు, కాట్నం వెంకటయ్య, శంసు, వెంకన్న, రాములు, ఉన్నారు.

భూసేకరణకు రైతులు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ రమణారెడ్డి

చింతపల్లి : శివన్నగూడెం ప్రాజెక్టు ముంపునకు గురైన చర్లగూడెంలో నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని, ఇందుకు రైతులు సహకరించాలని ఆర్డీఓ రమణారెడ్డి కోరారు. మంగళవారం వర్కలగ్రామంలో సర్వేనంబర్ 173లో భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూసేకరణ చేసేందుకు గ్రామంలోని రైతులు అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఆర్ఐ రామారావు, గ్రామ కార్యదర్శి బాలు, సర్వేయర్ రతన్లాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

మిర్యాలగూడ : పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉంచినట్ల ఏఓ సైదానాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని నందిపాడు గ్రామంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థలో విత్తనాల శాంపిల్స్‌ను కలెక్ట్ చేసి ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పీఏసీఎస్‌లలో పచ్చిరొట్ట ఎరువులు పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగు, జనుము, పిల్లిపెసర వంటి విత్తనాలు సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగులు 30కేజీల బ్యాగ్ రూ.2137.5, జనుము 40కేజీల బ్యాగ్ రూ.2510, పిల్లి పెసర 20కేజీల బ్యాగ్ రూ.2055 ఉన్నట్లు తెలిపారు. రైతులు తొలకరి వర్షాలు పడినప్పుడు పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకోని పూతదశలో లేదా 45రోజుల్లో కలియదున్ని వరి పంట వేసుకున్నట్లయితే భూసారం పెరిగి దిగుబడులు గణనీయంగా పెరుగుతాయన్నారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట విత్తనాలు

గుర్రంపోడు : 50శాతం రాయితీపై పచ్చిరొట్ట ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగ 30 కేజీ సంచి రూ. 2137, జనుము 40 కేజీ రూ.2510 అందించనున్నట్లు తెలిపారు. రైతులు తమ భూమి పాసుపుస్తకము, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలని కోరారు. జీలుగ 125 క్వింటాళ్లు, జనుము 50 క్వింటాళ్లు పంపిణీకి సిద్ధంగా ఉందని తెలిపారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మ అన్నారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 24వ తేది వరకు నిర్వహించనున్న మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, ఎమ్మార్పీలు సాగరయ్య, రఘు, గులాం అహ్మద్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, తదితరులున్నారు.

ఆధునిక బోధన పద్ధతులపై అవగాహన ఉండాలి

మిర్యాలగూడ : ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా విద్యాశిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కె.నరసింహ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఎం.బాలాజీనాయక్, ఆర్.వరలక్ష్మీ, రిసోర్స్‌పర్సన్స్ గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్, ఆశాలత పాల్గొన్నారు.

ఉత్తమ బోధన మార్గాలు అనుసరించాలి

కొండమల్లేపల్లి : విద్యార్థులకు వినూత్న, ఉత్తమ బోధన పద్ధతులు అనుసరించాలని ఎంఈఓ నాగేశ్వర్‌రావు తెలిపారు. కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు మండల స్థాయిలో ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ప్రారంభంలో మండల రిసోర్స్ పర్సన్, ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సీహెచ్.శశిధర్, బి.శ్రీనివాస్, ఏ. అంజయ్య, వి.రవికుమార్, వెంకట్‌రెడ్డి, దేవులయ్య, పాల్గొన్నారు.

నిడమనూరు : ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మెరుగుపడేందుకు ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణను నిడమనూరు ఆదర్శ పాఠశాలలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు గౌతమ్, డీఆర్పీ సుదర్శన్, ఎమ్మార్పీలు సైదులు, అంజయ్య, యాదిరెడ్డి, విజయలక్ష్మి, ఏడుకొండలు, శ్రీను, సైదులు, జాన్ రెడ్డి పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చింతపల్లి : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థులకు నూతన పద్ధతుల ద్వారా బోధించాలని, చింతపల్లి ఎంఈఓ నీరుడు అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటేశ్వర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మునిని కృష్ణమ్మ, రిసోర్స్ పర్సన్స్ వాసుదేవ రెడ్డి, పాల్గొన్నారు.

పెద్దవూర : ఐదు రోజుల పాటు వివిధ అంశాలపై ఇవ్వనున్న వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, హెచ్ఎంలకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శేషు, ఆర్పీలు మేదరి దేవేందర్, దుర్గాప్రసాద్, నరేందర్, సంతోష్, జాహెదాబేగం పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

పెద్దవూర : మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారని ఎస్ఐ పి.వీరబాబు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని చలకుర్తిలో రోడ్డు ప్రమాదాల నివారణపై నల్గొండ డీటీఆర్‌బీ, కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు అందించే ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లోకేష్‌రెడ్డి, హరిలాల్, కేఎం రాజు, కళాబృందం పురుషోత్తం, చంద్రశేఖర్, సత్యం, మురళీ పాల్గొన్నారు.